
జైనథ్: సీతారాముల విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువస్తున్న భక్తులు

ఆదిలాబాద్ రూరల్: యాపల్‌గూడలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

పట్టణంలోని ప్రధాన వీధులను పరిశీలిస్తున్న ఎస్పీ

కనుల పండువగా బాలరాముడి ప్రాణప్రతిష్ఠ

పట్టణంలో ఇంటి ఎదుట ముగ్గులను దీపాలతో అలంకరిస్తున్న మహిళలు

అయోధ్యలో బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఊరూరా ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్నది. ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. శోభాయాత్రలు, భజనలతో సర్వత్రా భక్తిభావం వెల్లివిరిసింది. జై శ్రీరామ్ నామస్మరణలతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం ఐదు గంటల నుంచే ప్రత్యేక పూజలు, యజ్ఞయాగాదులు, భజనలు చేయగా, ఆలయాలన్నీ కిటకిటలాడాయి. 500ఏండ్ల కల నెరవేరడంతో రామభక్తులు సంబురపడ్డారు. వాడవాడలా అన్నప్రసాదాలు వితరణ చేశారు. వేములవాడ రాజన్న ఆలయంలోనూ ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళ ఇండ్లల్లో దీపాలు వెలిగించి, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను తలపై చల్లుకొని వేడుకలను సంబురంగా జరుపుకొన్నారు. పలు గ్రామాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేయగా, బాలరాముడి ప్రాణప్రతిష్ఠ వేడుకలను ప్రజలు తిలకించారు.

– నెట్‌వర్క్

బోథ్‌లో ఆయోధ్య రామాలయ నమునాతో విద్యార్థులు

ఉట్నూర్ రూరల్ : చింతగూడలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ

ఇంద్రవెల్లి: రాముడి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి:: సీతారాముడు, లక్ష్మణ్, హనుమంతుడి వేషధారణలో చిన్నారులు

తాంసి : అభయాంజనేయస్వామికి పూజలు చేస్తున్న భక్తులు

ఆదిలాబాద్ రూరల్: హారతి ఇస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

నేరడిగొండ: తేజాపూర్‌లో రాముడి శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

బజార్‌హత్నూర్‌లో ..

భీంపూర్: అంతర్గాంలో

ఎయిడ్స్‌పై కళాజాత

ఇచ్చోడ: అవగాహన కల్పిస్తున్న కళాకారులు

ఇచ్చోడ, జనవరి 22 : మండలకేంద్రంలో ఎయిడ్స్ నియంత్రణపై సోమవారం కళాకారులు కళాజాత ప్రదర్శన నిర్వహించారు. కళాకారులు తమ ఆటాపాటలతో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. వ్యాధి ఉన్న వ్యక్తికి బ్లేడు కటింగ్ చేసి అదే బ్లేడ్‌తో మనకు కటింగ్, షేవింగ్ చేయడం వల్ల మనకు కూడా అలాంటి వ్యాధులు వస్తాయన్నారు. ఎయిడ్స్ ఉన్న వ్యక్తులు తగు జాగ్రత్తలో ఉండడం వల్ల మనకు కూడా ఎటువంటి హాని కలగదని తెలిపారు. ఎలాంటి అనుమానం ఉన్నా వారు ఆదిలాబాద్ జిల్లాకేంద్రంలోని డీఎంహెచ్‌వో ఆఫీస్‌కి వెళ్లి చికిత్సలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఓఆర్‌డబ్ల్యూ లుకుంబాయి, కళాజాత బృందం సభ్యులు కాత్లే శ్రీధర్, ఆదివాసీ సకల కళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు చాహకటి తానుబాయి, కార్యదర్శి ఆనంద్, దత్తు పాల్గొన్నారు.

అవసరమైన పనులు గుర్తించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

బోథ్, జనవరి 22 : గ్రామాల్లో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి ప్రణాళికలో రూపొందించాలని బోథ్ ఎంపీపీ తుల శ్రీనివాస్ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బీపీడీపీ (బ్లాక్ డెవలప్‌మెంట్ ప్లాన్) పై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... ఎంపీటీసీల పరిధిలోని గ్రామాల్లో కావాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి వివరాలు అందించాలని ఆయన సూచించారు. సమావేశంలో ఎంపీడీవో సుశీల్‌రెడ్డి, ఎంపీవో జీవన్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ఎదులాపురం: బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు వేసిన చిత్రాలు

ఎదులాపురం,జనవరి22 : జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల19 నుంచి 24వ తేదీ వరకు విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహిస్తున్నామని మహిళా సాధికారత జండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో విద్యార్థులకు సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్యా సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 24 న బహుమతులు ప్రదానం చేస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్షరాస్యత నిపుణుడు నిఖిలేశ్వర్ , పాఠశాల ప్రధానోపాధ్యాయిని సుజాత, ఉపాధ్యాయురాలు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది ఉన్నారు.

24న ఆదిలాబాద్ జిల్లా బంద్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 22 : ఆదిలాబాద్-ఆర్మూర్ రైల్వే లైన్ సాధన కోసం చేస్తున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని సాధన కమిటీ అధ్యక్షుడు కాశవేని నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఆదిలాబాద్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సాధన కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఉద్యమంలో భాగంగా ఈనెల 24న జిల్లా బంద్ పాటించాలని అఖిలపక్ష సమావేశంలో తీర్మానం చేసినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు విద్యా సంస్థలు, వాణిజ్య వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌కు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మెట్టు ప్రహ్లాద్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాధన కమిటీ అధ్యక్షుడు కాశవేని నారాయణ యాదవ్

13 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

రూ.39 వేల నగదు స్వాధీనం

ఎదులాపురం,జనవరి22 : ఆదిలాబాద్ పట్టణంలోని చేపల మార్కెట్ సమీపంలో సోమవారం పేకాట ఆడుతున్న 13 మందిని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సీఐ కే.సత్యనారాయణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.39వేలు నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్ఐ హబిబ్‌ఖాన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలో విద్యార్థినుల ప్రతిభ

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు

ఇచ్చోడ, జనవరి 22 : ఉట్నూర్‌లోని కేబీ కాంప్లెక్స్‌లో ఇటీవల నిర్వహించిన ఇంటర్ సొసైటీ లీగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో టీటీడబ్ల్యూ యూఆర్‌జేఎస్ బాలికల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్17 బాక్సింగ్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న అర్చన రజత పతకం, 400 మీటర్లలో పదో తరగతి చదువుతున్న వైష్ణవి కాంస్య పతకం సాధించింది. వీరిని ప్రిన్సిపాల్ రత్నకుమారి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరావ్, వైస్ ప్రిన్సిపాల్ అశ్విని,లక్ష్మి, పీడీ, పీఈటీలు,ఉపాధ్యాయులు అభినందించారు.

క్రీడలతో మానసికోల్లాసం

ఇచ్చోడ, జనవరి 22 : క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన లోక శ్రీనివాస్ రెడ్డి స్మారక బ్యాడ్మింటన్ (షటిల్) పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, ఎంపీటీసీ శివరెడ్డి, సర్పంచ్ సునిత చౌహాన్, సీఐ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శిరీష్ రెడ్డి, మానిక రాథోడ్, అబ్దుల్ షాబీర్, ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

ప్రతిభ కనబర్చిన వైద్యులను అభినందిస్తున్న రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్

రిమ్స్ వైద్యుల ప్రతిభ

ఎదులాపురం, జనవరి 22: ఆదిలాబాద్ రిమ్స్ వైద్యశాల ఫోరెన్సిక్ విభాగం వైద్యులు ప్రతిభ కనబర్చారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన 45వ జాతీయ ఫోరెన్సిక్ మెడిసిన్ కాన్ఫరెన్స్‌లో ఐఏఎఫ్ఎమ్ బెస్ట్ పేపర్ విభాగంలో రిమ్స్ వైద్యబృందం రెండో స్థానంలో నిలిచింది. ఫోరెన్సిక్ విభాగం వైద్యులు బి.కరుణాకర్, అంకిత్‌రావు, మజర్ కారుణ్య అవార్డులు సాధించారు. జాతీయ కాన్ఫరెన్స్‌లో ప్రతిభ కనబర్చిన వైద్యులను రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ అభినందించారు.

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న సర్పంచ్ బీ మల్లేశ్

బోథ్, జనవరి 22: మండలంలోని పొచ్చెర గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ బీ మల్లేశ్ భూ మిపూజ చేసి ప్రారంభించారు. గ్రామస్తులంతా కలిసి దాతల సహకారంతో ఆలయ నిర్మాణ పనులు చేపట్టారు. ఎంపీటీసీ రాజమణి, వీడీసీ సభ్యులు,కుల సంఘాల ప్రతినిధులు, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

మహిళలకు గుడ్లు అందజేస్తున్న సర్పంచ్

బోథ్, జనవరి 22 : మండలకేంద్రంలోని పోచమ్మ గల్లీలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం సర్పంచ్ సురేందర్ యాదవ్ తనిఖీ చేశారు. కొంత మంది తమకు సరుకులు సరిగా రావడం లేదని సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో కేంద్రాన్ని తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరుకులు రాని వారి పేర్లు ఆన్‌లైన్ నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గర్భిణులకు పాలు, గుడ్లు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్, అంగన్‌వాడీ టీచర్, ఆయ పాల్గొన్నారు.

27 న భీంపూర్ మండల సమావేశం

భీంపూర్, జనవరి22: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 27 న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని ఎంపీపీ కుడిమెత రత్నప్రభ, ఎంపీడీవో శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో హాజరు కావాలని కోరారు. అన్నిశాఖల బాధ్యులు ప్రగతి నివేదికలతో హాజరుకావాలని వారు సూచించారు.

రేపు కంఠలో బాలిక దినోత్సవం

ఎదులాపురం, జనవరి22 : జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ (డీఎల్ఎస్ఏ) ఆధ్వర్యంలో ఈ నెల 24న జైనథ్ మండలంలోని కంఠ గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహిస్తున్నట్లు డీఎల్ఎస్ఏ కార్యదర్శి క్షమాదేశ్‌పాండే ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల 24 న సాయంత్రం 5 గంటలకు జిల్లా కోర్టు సమావేశ మందిరంలో పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించుకునేందుకు తీసుకోవాలసిన చర్యలపై సమావేశం ఉటుందన్నారు.

తాగుడుకు బానిసై ఒకరి ఆత్మహత్య

ఉట్నూర్ రూరల్, జనవరి 22: తాగుడుకు బానిసై మండల కేంద్రంలోని పాత బస్టాండ్ ఏరియాకు చెందిన రామకృష్ణ(46) మనోవేదనకు గురై సోమవారం గంగన్నపేట్ గ్రామంలోని చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై మనోహర్ తెలిపిన వివరాల.. ప్రకారం కొన్ని రోజులుగా మద్యం అతిగా సేవిస్తూ తిరిగేవాడు. గత రెండు రోజుల నుంచి కనబడకపోవడంతో సోమవారం ఉదయం గంగన్నపేట్ చెరువులో చెపలు పడు తున్న వారికి మృతదేహం కనబడడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని బయటకు తీయించడంతో రామకృష్ణగా గుర్తిం చారు. బంధువులకు సమాచారం అందిచారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు. మృతునికి భార్య శ్రీలత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

తాంసి(తలమడుగు), జనవరి 22 : మండలంలోని రుయ్యాడి మాల సంక్షేమ సంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సభ్యులను జడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ.. యువకులకు చోటు కల్పించడం అభినందనీయమని తెలిపారు. కష్టపడి పని చేసి కుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు అడుగు అఖిలేశ్, ప్రధానకార్యదర్శి సుధాకర్, ఉపాధ్యక్షుడు మహేందర్, కోశాధికారి నక్క వేణి, కార్యదర్శులు రాకేశ్, కిరణ్ సంఘం నాయకులు బిట్ల చైతన్య, లస్మన్న, చిన్న గంగన్న, రావుల గంగన్న పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677